ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 242-L (NS)**

**Code No. : 242-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ದ್ವಿತೀಯ ವರ್ಷ

# D.Ed. SECOND YEAR

ಶಿಕ್ಷಣ

**EDUCATION**

# ರೂಢಿಯಾಗಿ ಶಿಕ್ಷಣ

# EDUCATION AS PRACTICE

(తెలుగు భాషాంతర)

(Telugu Version)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**(New Syllabus)**

ದಿನಾಂಕ : 17. 05. 2019 ]

Date : 17. 05. 2019 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

## భాగము – I

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. డ్యూయి కల్పనను మార్చి, బోధనను స్వీయావలోకన అభ్యసనంగాచేసిన గొప్పదవానికి పాత్రుడయిన వ్యక్తి

   (A) రాబర్ట్ గ్యానె (B) గిబ్స్

   (C) జాన్సన్ (D) ఆండ్రూ పొల్లార్డ్

2. పిల్లల అనుభవాలకు, వారి అభిప్రాయాలకు మరియు వారి సక్రియపాత్రకు అగ్రస్థానం ఇచ్చునది

   (A) కృత్మాధార విద్యా విధానం (B) శిశుకేంద్రిత విద్యా విధానం

   (C) విమర్శనాత్మక విద్యా విధానం (D) పురాతన విద్యా విధానం

3. ఆత్మానందానుభూతి పొందినవారిని ఇతరులకంటె భిన్నంగా గల అంశాలేవనగా

I. ఇతరులు అడుగకనే సాయంచేయుట

II. ఇతరులను వారికనుగుణంగానే స్వీకరించుట

III. ఇతరులతో సూక్ష్మతను పెంపొందించుకొనుట

IV. ఇతరుల భావనలు, అవసరాలను తెలుసుకొనుట

*వీటిలో :*

(A) III మరియు IV సరైనవి (B) I, III మరియు IV

(C) I, II మరియు III (D) II మరియు III

4. NCF - 2005 సిఫార్సు ప్రకారంగా పిల్లల్లో జ్ఞాన నిర్మాణానికి అడ్డంకియైన అంశం

(A) కంఠస్తం అభ్యసన (B) ప్రశ్నించుట

(C) స్వీయావలోకన (D) సహకార అభ్యసన

5. రాబర్ట్ గ్యాన్‌గారి బోధనా నమూనాయొక్క క్రమానుగత అంశాలు

(A) విశ్లేషణ, నమూన, అనుష్ఠానం, అభివృద్ధి, మూల్యాంకనం

(B) విశ్లేషణ, నమూన, అభివృద్ధి, అనుష్ఠానం, మూల్యాంకనం

(C) నమూన, అభివృద్ధి, అనుష్ఠానం, మూల్యాంకనం, విశ్లేషణ

(D) మూల్యాంకనం, నమూన, అనుష్ఠానం, అభివృద్ధి, విశ్లేషణ

6. ఈ కిందివాటిలో ఏది సృజనాత్మక ఆలోచనా నైపుణ్యం యొక్క అంశం

(A) బహుముఖ ఆలోచన (B) నవ్యత

(C) కొత్తదనం (D) స్వీయ-అవగాహన

7. స్వాభావిక అభ్యసనా పరిసరపు సృష్టికై బోధనా నమూన తయారీలో అలవరచుకోవాల్సిన తంత్రాలు

I. తెరచిన / స్వేచ్ఛా విద్యావిధానం

II. సహపాటుల / సహోధ్యాయులతో అభ్యసనానికి అవకాశాలు

III. ఉపాధ్యాయులు మాత్రమే చేపట్టదగు మూల్యాంకన కార్యాలు

IV. అభ్యసనార్థుల ఎంపిక కార్యాలు

*వీటిలో :*

(A) I, II మరియు IV (B) II మరియు III

(C) II మరియు IV (D) I, II మరియు III

8. వస్తురూప వనరులకు ఉదాహరణ

(A) ఎనికెన (కంప్యూటర్) (B) పరిసరం

(C) ఉపాధ్యాయులు (D) సమాజం

9. కింది వాటిలో ఏది పాఠశాల అభివృద్ధికి క్లిష్టమైనది ?

(A) సిబ్బంది నియామకం (B) సిబ్బంది స్వీయ అభ్యసనం

(C) సిబ్బందియొక్క సహోద్యోగితనం (D) సిబ్బందికి కల్గించు సౌకర్యాలు

10. 'భారరహిత అభ్యసనం' గూర్చి ప్రస్తావించిన నివేదిక

(A) కొఠారి కమిషను నివేదిక (B) సెమన్స్ నివేదిక

(C) వుడ్స్ నివేదిక (D) యశ్‌పాల్ కమిషను నివేదిక

## భాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. 'భాష జ్ఞానాత్మక వికాసాన్ని ఏర్పరుచును' ఈ నిర్వచనాన్ని సంక్షిప్తంగా వివరించండి.

12. పురాతన తరగతి మరియు కలుపుగోలుతనపు స్నేహపూర్వక తరగతి నడుమగల ఏవేని *రెండు* తేడాలను రాయండి.

13. స్వీయావలోకన ఆలోచనయొక్క ఏవేని *రెండు* లక్షణాలను వివరించండి.

14. సమస్యాపరిహార నైపుణ్యాన్ని విద్యార్థులలో ఏవిధంగా పెంపొందించగలరు ?

15. ఒక ఉత్తమమైన పాఠశాల పంచాంగం ఏయే అంశాల ద్వారా నిర్ణయించబడుతుంది ?

16. విమర్శనాత్మక ఆలోచనాపరుల ఏవేని *రెండు* లక్షణాలను వివరించండి.

17. అభ్యసన వనరులను ఉపయోగించెడు విషయానికి సంబంధించి నిర్ణయించెడి ఏవేని *రెండు* అంశాలను స్పష్టంచేయండి.

18. ఉపాధ్యాయులు బహుముఖ ప్రజ్ఞావంతులై ఉండాలి ? ఎందువలన ?

## భాగము – III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) శిశుకేంద్రిత విద్యావిధానం అనగానేమి ? ఈ విధానపు ప్రముఖ లక్షణాలను తెల్పండి.

*లేదా*

b) విమర్శనాత్మక విద్యా విధానంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించండి.

20. a) 'పాఠశాల ఒక సంస్థ'. విశ్లేషించండి.

*లేదా*

b) 'పాఠశాల ఉపాధ్యాయుల వృత్తిపర అభివృద్ధికి అవకాశాలను పాఠశాలే కల్పించాలి' ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

21. a) పురాతన తరగతి మరియు నిర్మాణవాద తరగతులకుగల ఐదు తేడాలను రాయండి.

*లేదా*

b) పాఠశాల నిర్వహణ వ్యవస్థలోని ప్రక్రియలను తెలిపి, వాటిలో ఏవేని *రెండింటిని* సంక్షిప్తంగా వివరించండి.

22. a) రాబర్ట్ గ్యానెగారి బోధనా పద్ధతి నమూనాయొక్క ప్రక్రియలను ఏవిధంగా రూపించగలరు ?

*లేదా*

b) పొజిషన్ పేపర్ చే కల్పించబడిన తరగతి సంవనంయొక్క మార్గదర్శిత సూత్రాలను ఉపాధ్యాయులుగా మీరెట్లు ఉపయోగించెదరు ?

23. a) మీకిష్టమైన ఒక పాఠానికి 5E నమూనాలో పాఠ్యపథకము రచించండి.

*లేదా*

b) తరగతి బోధనాభ్యసన సన్నివేశంలో స్కాఫోల్డింగ్ ను ఉపయోగించునపుడు ఐదు అభ్యసనా సందర్భాలను మీరెట్లు సృజించగలరు ?

24. a) మీరు ఎంపికచేసుకున్న అభ్యసనా వనరులలో ఏవివుండాలి, ఏవి ఉండరాదు అను ఐదు అంశాలుగల ఒక పట్టికను రచించండి.

*లేదా*

b) మీరే ఎన్నుకున్న అభ్యసనా వనరుల అత్యుత్తమంగా ఉపయోగించుకోడాన్ని కచ్చిత పరచుకోడానికై స్వీయావలోకనంలో నిమగ్నంచేయుటకు ఐదు ప్రశ్నలను రచించండి.

25. a) మీ విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనను ప్రేరేపించుటకు ఎటువంటి చర్యలను రూపించగలతో స్పష్టంచేయండి.

*లేదా*

b) విద్యార్థులలో నిర్ణయం తీసుకొను నైపుణ్యం గలదని ఎలా గుర్తించగలరు ? ఉదాహరణలతో స్పష్టంచేయండి.

26. a) అభ్యసనా వనరులు అనగానేమి ? ఈ వనరులను గుర్తించడానికి సంబంధించి నిర్ణయించుకొనునపుడు ఏయే కొలమానాలు మరియు అంశాలను గుర్తుంచుకోవాలో వివరించండి.

*లేదా*

b) మీరే ఎంచుకున్న ఒక పాఠానికి ఎటువంటి ఐదు వస్తురూప వనరులను ఉపయోగించుకుంటారో తెల్పండి.